కథా నిలయం



కలిసి రావటం లేదు. మునుపు పొల్గొన్న
ప్రతి

# నీటి మెట్లు

బి.పి. కరుణాకర్

అరగంట ముందు వచ్చి ఉంటే ఎంతో బావుండేది? ప్రకాశం అతని గదిలోనే దొరికేవాడు. తనకు ఇన్ని బాధలుండేవి కావు అనుకుంటూ ట్యాంక్ బండ్ ఫుట్ పాత్ మీదున్న బెంచి మీద కూర్చున్నాడు రవి.

అప్పటికి ఆ మాట చాలాసార్లు అనుకున్నాడు. తనను తాను ఎంత నిందించుకున్నా ఏం లాభం? బస్సు దిగి ప్రకాశం గది పట్టుకోవడం కష్టమయింది, తనకు. హైదరాబాద్ రావటం ఇది మూడోసారి. వచ్చిన ప్రతిసారీ వేగంగా మారిపోతుంది. ఇప్పటిలాలోగడ కూడా ఇంటర్వ్యూలకే వచ్చాడు. కాని ఫలితం లేకపోయింది. తిరిగి వెళ్లి పోయాడు. ఇప్పుడొచ్చిన ఇంటర్వ్యూలో కూడా పాత పాటే ఎదురయితే ఇక్కడ ఉండి తంటాలుపడి, దేనిలోనో ఒక దానిలో ఎంత
తక్కువ జీతానికైనా చేయటానికి సిద్ధపడి వచ్చాడు.

మరుసటి రోజు ఇంటర్వ్యూ ఉంది. దీనికి ముందు రెండుసార్లు కంపెనీ వాళ్లు టెలిఫోన్‌లో ఇంటర్వ్యూ చేశారు. సబ్జెక్ట్ గురించి, తను చేసిన ప్రాజెక్ట్ మీద 40 నిమిషాల పాటు గ్రిల్ చేశారు. తానెక్కడా తొందరపడలేదు. ఒకటీ, రెండూ తప్ప, వాళ్లడిగిన ప్రతి ప్రశ్నకూ జవాబు చెప్పాడు. దాని పర్యవసానమే ఈ చివరి ఓరల్ ఇంటర్వ్యూ. బాగా తయారయ్యాడు. ఏమవుతుందో, ఏమో? తను ఇంజినీరింగ్
పూర్తి చేసి ఇది నాలుగో సంవత్సరం. ప్రయత్నలోపాలేం లేవు. ఏదీ
ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్న డిగ్రీ పూర్తి చేశాక ఎందుకు ఏమీ చేయలేదని. ఏదైనా
ఉద్యోగం దొరికితే అనుభవం వస్తుంది. దేనిలోనైనా చేరదామంటే పలుకుబడి కలిగినవాళ్లెవరూ లేరు. ఎక్కడో తప్ప సాఫ్ట్ వేర్ కంపెనీలు రికమెండేషన్లు పక్కన పెట్టేస్తున్నారు.

చేతి గడియారం వంక చూసుకున్నాడు. ఒకటీ పదయింది. ఎండ హుస్సేన్‌సాగర్ మీంచి విసురుగా వీచే గాలికి చెదిరిపోతోంది.

ప్రకాశం అదృష్టవంతుడు. కాలేజీ నుండి అలా బయటకొచ్చాడో లేదో, ఉద్యోగం దొరికింది. మొదట్లో తక్కువ జీతం ఇచ్చినా, ఇప్పుడతను నెలకు 50 వేల వరకు తెచ్చుకుంటున్నాడు. మోటారు బైక్ కొన్నాడు. కారు కొనే ఉద్దేశంతో ఉన్నాడు. తనూ, ప్రకాశం కలిసి చదువుకున్నారు. తనతో చదువుకున్నవాళ్లలో ఎటూ కాకుండా పోయింది తనే. చాలామంది అమెరికా వెళ్లిపోయారు. ఎప్పుడైనా తన స్నేహితుల మాట వస్తే, మొదట్లో లేదు కాని, ఇంట్లో ఎవరూ ఆసక్తి చూపించటం లేదు. తన మీద తనకే జాలి వేస్తుంది. ఇంట్లో ఉంటే ఏదో తప్పు చేసినవాడిలా అనిపిస్తుంటే ఎక్కువ సమయం గ్రంథాలయంలో గడపటం మొదలు పెట్టాడు. తన చదువుకు అనుకోని ఖర్చు ఎక్కువే అయింది. తన తరువాత తమ్ముడూ, చెల్లెలు ఉన్నారు. తన చదువైపోయిన వెంటనే ఉద్యోగం చేసి, నాన్నకు తోడుగా ఉందామని అనుకున్నాడు. ఆ అనుకోవటం అనుకోవటం లానే ఉండిపోయింది.

చొక్కా జేబులోంచి డబ్బు బయటకు తీశాడు. మూడు వంద

లతో పాటు ఇంటర్వ్యూ కార్డు బయటకు వచ్చింది. 'మీరు వచ్చేటప్పుడు దయచేసి ఈ కార్డును మీతో తీసుకురండి. ఈ కార్డు లేకపోతే కంపెనీలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశం ఉండదు. గమనించి, సహకరించగలరు' అని ఇంగ్లీషులో ఉంది. మరుసటి రోజు పది గంటలకు ఇంటర్వ్యూ. గంట ముందైనా అక్కడ ఉండాలి. తనతో ప్రకాశం రాకపోవచ్చు.

కార్డు, డబ్బు చొక్కా జేబులో పెట్టుకున్నాడు. రాత్రి బస్సులో ప్రయాణం చేయటం వలన బడలికగా ఉంది. బస్సులో ఎంచేతనో నిద్ర పట్టలేదు. విసురుగా వీస్తున్న గాలికి, నిద్ర నెమ్మదిగా ముసురుకుంటోంది. కాని బలవంతాన అపుకుంటున్నాడు. ఉదయం తను ప్రకాశం గదికి వెళ్లినప్పుడు తలుపుకు ఉన్న తాళం చూడాగానే నిరుత్సాహపడిపోయాడు. అతనంత త్వరగా ఆఫీసుకు వెళ్తాడని తను అనుకోలేదు. ఏం చేయాలో తోచలేదు. హోటల్‌లో ఉండేంత డబ్బు లేదు. ప్రకాశానికి ఫోను చేస్తే తను ఆఫీసు నుండి తిరిగివచ్చేసరికి ఎనిమిదవుతుందని, ఒకసారి ఆఫీసులోకి వచ్చాక బయటికి రానీయరని చెప్పాడు. ఇల్లుగలవాళ్లింట్లో తన సూట్ కేస్ పెట్టి, దగ్గరలో ఉన్న హైదరాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చి, ముఖం కడుకుని మిగిలిన పనులు ముగించి స్టేషను కేంటీనులోనే భోజనం చేసి నడుచుకుంటూ ట్యాంక్ బండ్ చేరుకున్నాడు.

> చేతి గడియారం వంక చూసుకున్నాడు. ఒకటీ పదయింది. ఎండ హుస్సేన్‌సాగర్ మీంచి విసురుగా వీచే గాలికి చెదిరిపోతోంది.
>
> ప్రకాశం అదృష్టవంతుడు. కాలేజీ నుండి అలా బయటకొచ్చాడో లేదో, ఉద్యోగం దొరికింది. మొదట్లో తక్కువ జీతం ఇచ్చినా, ఇప్పుడతను నెలకు 50 వేల వరకు తెచ్చుకుంటున్నాడు. మోటారు బైక్ కొన్నాడు. కారు కొనే ఉద్దేశంతో ఉన్నాడు.

రవి అలా పది నిమిషాల పాటు కూర్చున్నాడో లేదో, అతని వెనకాల ఆటో రిక్షా ఆగింది. రిక్షాలోంచి ఎర్రటి చీర కట్టుకున్న ఆమె దిగింది.

రవి వెనక్కి తిరిగి చూశాడు. రిక్షాలో రావటం వలనేమో జుట్టు చిందరవందరై ఉంది. ఆమెకు 26 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండవు.

'చక్కగా ఉంది' అనుకున్నాడు.

చీర చెంగు భుజాల నిండా కప్పుకుని జుట్టు సవరించుకుంటూ 50 రూపాయల నోటిచ్చింది. రిక్షా అతను చిల్లర తిరిగి ఆమెకివ్వబోయాడు. ఆమె తీసుకోలేదు. 'ఉంచుకో' అని జుట్టు సవరించుకుంటూ, రవి పక్కగా నడుస్తూ, ఓరగా అతన్ని చూసి కొద్దిగా దూరంగా వెళ్లి, రెయిల్స్‌కు అనుకుని నిలబడి, రవిని మరోసారి చూసింది. కళ్లు గుండ్రంగా ఆకర్షణీయంగా ఉన్నాయి కాని ఎర్రగా, బాధతో గూడుకట్టుకున్నట్టున్నాయి. మెడలో పసుపు తాడుంది. చెవులు బోసిగా ఉన్నాయి. రవి ఆమెను పరీక్షగా చూస్తుంటే, తల తిప్పేసుకుంది.

రోడ్డు మీద వేగంగా వెళ్లే కార్లు తప్ప, ఆ సమయంలో ఫుట్ పాత్ మీద నడిచేవాళ్లు ఎక్కువ లేరు. ఉండుండి ఒక్కరో, ఇద్దరో తిరుగుతున్నారు.

ఆమెను తీసుకొచ్చిన ఆటోవాలా ఆటోను స్టార్ట్ చేస్తున్నాడు కాని, అది మొరాయిస్తోంది. నాలుగైదుసార్లు ప్రయత్నించి వీలు కాకపోయేసరికి రిపేరుకు దిగాడు.

రోడ్డు కవతల చెట్లు కింద పిల్లలు ఆడుకుంటున్నారు.

రోడ్డు దాటి చెట్టు కింద కూర్చుందామా అనుకుని లేవబోతూ ఆగి, ఎర్ర చీర ఆమె వంక చూశాడు.

చెప్పులు విడిచి కొద్ది దూరం వెళ్లి ఆగి చెట్టు కింద ఆడుకుంటున్న పిల్లల వంక చూసింది.

రవి దృష్టి కూడా పిల్లల మీదకు మళ్లింది. రెండు నిమిషాల పాటు పిల్లల్ని చూసి ఆమె వంక తిరిగాడు.

ఆమె తన చెప్పులు మటుకు ఎక్కడ వదిలి పెట్టిందో అక్కడే ఉన్నాయి.

ఎక్కడికి వెళ్లింది? అనుకుంటూ ఆటో అతని వంక చూశాడు.

అతను రిపేరులో పూర్తిగా మునిగిపోయి ఉన్నాడు.

ఆమె కనబడలేదు. అటు పక్కా లేదు. ఇటు పక్కా లేదు. కట్టుకుంది ఎర్రటి చీర కాబట్టి ఎంత దూరాన ఉన్నా గుర్తు పట్టవచ్చు.

కొంపదీసి హుస్సేన్‌సాగర్‌లో దూకిందా?

రవికి భయం వేసింది. ఆత్మహత్య చేసుకోటానికి ఇక్కడకు వచ్చిందా? రవి వంగి నీళ్లల్లోకి చూశాడు.

అప్పటికి ఆమె ఒక మునుగు మునిగి, పైకి లేచింది. ఆమెకున్న కష్టాలేమిటో?

రవి ఒక్క క్షణం ఆలస్యం చేయలేదు. రెయిల్స్ ఎక్కి నీళ్లల్లోకి దూకాడు. కొద్దిగా ఆలస్యం అయి ఉంటే ఆమెను అందుకోలేకపోయేవాడే!

చేయి దొరికింది. జారిపోకుండా గట్టిగా పట్టుకున్నాడు. గాజులు పలిగి చేతికి గుచ్చుకున్నాయి. విపరీతంగా నొప్పి పుడుతోంది. రక్తం కారుతున్నట్టనిపించింది. ఆమె చేతికీ గాజులు గుచ్చుకుని ఉండాలి.

ఆమె తన చేయి విడిపించుకోటానికి ప్రయత్నం చేస్తోంది. విదిలించుకుంటూ రెండో చేత్తో నెట్టేస్తున్నకొద్దీ, రవి పట్టు బిగించసాగాడు.

ఆమె కింకా చనిపోవాలనే ఉంది. చావే ఆమెకు సంతోషంగా ఉంది.

రవి ఆమె నడుం చుట్టూ చేయి వేసి గట్టిగా పట్టుకుని, ఒడ్డుకు తీసుకువచ్చాడు. అదృష్టవశాత్తు ఆమె నీళ్లు మింగలేదు. నీళ్లలో ఆమె ఏ మాత్రం బరువుగా ఉన్నట్టు అనిపించకపోయినా, ఒడ్డుకు తీసుకొచ్చాక ఆమె బరువుగా ఉన్నట్టు అనిపించింది.

అప్పటికీ ఆమె పెనుగులాడుతున్నా ఆమెను వదల్లేదు. పట్టు సడలిస్తే మళ్లీ నీళ్లలో ఎక్కడ దూకుతుందేమోనని భయంగా ఉంది.

ఆమె చనిపోకుండా రక్షించగలిగాడు. కాని ఒడ్డు దగ్గరి నుండి పైకి తీసుకురావటం తేలిక అనిపించలేదు. రాళ్లకు పాకుడు పట్టి కాళ్లు జారుతున్నాయి. చాలా కష్టపడి ఆమెను పైకి తీసుకువస్తుంటే, సహాయానికి ఎవరయినా వస్తారేమోనని ఎదురుచూశాడు. ఈ సంఘటన ఎవరి దృష్టినీ ఆకర్షించినట్టు లేదు.

ఫుట్ పాత్ మీదకు తీసుకువచ్చి కూర్చోపెట్టిన తరువాత, ఆత్మహత్యాప్రయత్నం చేసినందుకు కోపంతో ఆమె మీద అరవాలనిపించింది. ఆమె ముఖంలోకి చూశాక అరవలేకపోయాడు. ఆమెను పైకి మోసుకుంటూ తెచ్చినందుకు ఆయాసంగా ఉంది. ఇద్దరి గుడ్డలూ పూర్తిగా తడిసిపోయాయి.

"ఎందుకంత పిచ్చిపని చేశారు?" నెమ్మదిగా అడిగాడు.

ఆమె దుఃఖం ఆపుకోలేకపోయింది. రెండు చేతులతో ముఖం కప్పుకుని కట్టలు తెంచుకున్నట్టు ఏడుస్తుంటే, ఆమెను ఎలా ఓదార్చాలో రవికి అర్థం కాలేదు.

చొక్కాకు అంటిన బురద తుడుచుకుంటూ అప్రయత్నంగా జేబు తడుముకున్నాడు. జేబులో ఉండాల్సిన డబ్బూ, ఇంటర్వ్యూ కార్డూ లేవు. నీళ్లలో పడిపోయి ఉండాలి.


అతని గుండె జల్లుమంది.

రెయిలింగ్ పట్టుకుని ముందుకు వంగి చూశాడు. నీటి మీద

# అమ్మా ఏది నీ చిరునామా?...

సృష్టికి మూలం అమ్మ, అనురాగానికి అర్థం అమ్మ, మమతకు మారుపేరు అమ్మ, కనిపించే ప్రత్యక్షదైవం అమ్మ, తప్పటడుగులు వేస్తూ మనం పలికే తొలి పలుకు అమ్మ, తొలి గురువు అమ్మ, ప్రసవవేదనలో కూడా బాధను దిగమింగుకొని మనకు జన్మనిచ్చేది అమ్మ,

బాధలో ఉన్నప్పుడు ఓదార్చే నేస్తం అమ్మ, గాయం తగిలినపుడు మన నోటి వెంబడి వచ్చేది 'అమ్మ' అనే పదం. మనను నిత్యం కనుపాపలలో దాచుకుంటూ, తన చేత్తో గోరుముద్దలు కలిపి నోటికి అందించేది అమ్మ, బుడిబుడి నడకలు నేర్పుతూ చక్కని సత్ప్రవర్తనను నేర్పేది అమ్మ, తన కోసం ఆలోచించక మన కోసం, మన భవిష్యత్తు కోసం నిరంతరం తపించేది అమ్మ. అల్లారు ముద్దుగా పెంచి, అందివచ్చిన కొడుకు వార్ధక్యంలో చేతికర్రలా సాయపడతాడని కోరుకుంటుంది. కాని ఆ కల కలగానే మిగులుతుంది తప్ప నిజమవదు. తల్లి కుటుంబం కోసం ఎన్నో త్యాగాలను చేస్తుంది. ఆఖరికి తన ప్రాణాలకు సైతం తెగించి మనకు జన్మనిస్తుంది. విద్యా బుద్ధులు నేర్పి, ప్రపంచం ఇలా వుంటుంది అని తెలియజేస్తుంది. మరి అంత గొప్ప మాతృమూర్తికి మనం ఏమి చేస్తున్నాం? చివరి రోజుల్లో వేదన, అశాంతి, అసంతృప్తులను బహు మానంగా ఇస్తున్నాం. మన కోసం నిరంతరం శ్రమిస్తూ, మనకె లాంటి ఇబ్బందీ కలగకుండా జాగ్రత్తగా కాపాడే తల్లికి, చివరి క్షణాన గుక్కెడు నీటిని కూడా అందించలేనంత దూరంలో ఉన్నాము.



మనం చిన్నప్పుడు స్కూలుకెళ్లమని మారాం చేస్తే చిట్టిచిట్టి కథలు చెబుతూ చక్కగా తల దువ్వి, స్కూల్ యూనిఫారమ్ తొడిగించి పౌడర్ అద్ది పుస్తకాల బ్యాగును తాను మోస్తూ, ఒక భుజంపై వాటర్ బాటిల్‌ను తగిలించుకొని మన చేయి పట్టుకుని నడిపించుకుంటూ స్కూల్‌కు తీసుకెళ్తుంది. కొంచెం వయసొచ్చాక మనంతట మనం స్కూల్‌కి వెళ్తుంటే ఇంటి గుమ్మం ముందు నిలబడి మలుపు తిరిగే వరకూ టాటా చెబుతుంది. మండుటెండలో గొడుగు తీసుకుని స్కూల్‌కి వచ్చి మనల్ని తీసుకువెళ్తుంది. తాను ఎండలో నడుస్తూ తన బిడ్డకు గొడుగు పడుతుంది. జోరువానలోనైనా తాను తడుస్తూ మనకు గొడుగు పడుతుంది. తెలిసీతెలియక చేసిన తప్పులకు తీయగా మందలిస్తుంది. చదివిన చదువుకు మంచి ఉద్యోగం రాగానే సంబరపడుతుంది. ఉద్యోగ రీత్యా ఊరు, రాష్ట్రం, ఆఖరికి దేశం కూడా విడిచి వెళ్లాల్సివస్తే, చిరునవ్వుతో సాగనంపి లోలోపల కుమిలిపోతూంటుంది. కళ్ల ముందు ఎదిగిన కొడుకు కడ దాకా తోడు ఉంటాడనుకుంటే దూరమయ్యాడే అని బాధపడుతుంది. కొంత కాలం తరువాత వివాహం జరిపించి కలిసివుండచ్చులే అనుకుంటుంది. కాని మారుతున్న కాలానికి తగ్గట్టుగా ఆ భార్య, భర్త ఉద్యోగాల నిమిత్తం విదేశాలకు వెళ్లి స్థిరపడతారు. కన్న తల్లిని ఒంటరిదాన్ని చేసి దూరంగా ఉంటారు. కూతురికి చదువైన తరువాత పెళ్లి చేసి అత్త వారింటికి సాగనంపి , ఆమె సుఖంగా వుంటే చూస్తూ మురిసిపోతుంది.

అబ్బాయి ఉద్యోగం వచ్చి దూరమవుతాడు, అమ్మాయి పెళ్లి చేసుకుని దూరమవుతుంది. మరి నిత్యం మనల్ని కాపాడుతూ. కంటికి రెప్పలా చూసుకుంటూ, తన గుండె గూటిలో దాచుకునే అమ్మ ఒంటరైపోతుంది.

చివరికి అమ్మ చిరునామా ఏది?

- అనిల్

9948140255.

---

తేలుతూ కనబడలేదు. గుండె భారం కాసాగింది. డబ్బు పోయినందుకు బాధ వేయడం లేదు.

ప్రస్తుతం తనకున్న ఒకే ఒక్క ఆధారం ఆ కార్డు. అది లేకపోతే తనను కంపెనీ లోపలకు వెళ్లనీయరు. ఉద్యోగం రాదు. మరో ఉద్యోగం ఎప్పటికి దొరకాలి?

ఆ కార్డు కావాలి.

ఆమెను రక్షించటానికి ఏ చోట దూకాడో అక్కడే పడిపోయి ఉంటుంది. కష్టమనుకోకుండా వెతికితే దొరక్కపోదు. రెయిలింగ్ ఎక్కి సరిగ్గా ఆ చోటే దూకాడు.

ఆటో మరామత్తు పూర్తయి, ఆటోవాలా స్టార్ చేయటానికి ప్రయత్నం చేస్తుంటే, ఆమె లేచి నిలబడింది.

చీరలోంచి నీళ్లింకా కారుతున్నాయి. అంచులు పిండి చెప్పులు తొడుక్కుని ఆటో దగ్గరకు మెల్లగా నడుచుకుంటూ వచ్చి, ఆటోలో కూర్చుని, "నన్నెక్కడి నుండి తీసుకువచ్చావో అక్కడికే తీసుకు వెళ్లు" నెమ్మదిగా అంది.

ఆటో కదిలింది.

ఆ సమయంలో ఆమెకు తన చిన్నపిల్లలూ, భర్తా, గుర్తు వచ్చే సరికి కళ్లల్లో నీళ్లు మళ్లీ ఉబికాయి. తనీ పనికి ఎందుకు ఒడికట్టింది? పిల్లల్ని దిక్కు లేనివాళ్లను చేసి ఎందుకు చనిపోవాలని అనుకుంది? ఎన్నో ప్రశ్నలు తరుముకువస్తున్నాయి. ఒక్క దానికీ జవాబు అందటం లేదు.

ఆటో ట్యాంక్ బండ్ దాటిన తరువాత...

జనం ఒక్కొక్కరుగా గుమిగూడుతున్న సమయానికి,

ఈత రాని రవి రెండో మునక వేసి,

మరిక తేలలేదు!